RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :12 - సంచిక : 29- పేజీలు : 6 - వెల : రూ : 3 - మంగళ వారం 25 , జూన్ 2024

## హై లైట్స్

### శ్రీ సంగమేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 24 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం పరిధిలో జుక్కల్ గ్రామ శివారులో సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య కుటుంబ సమేతంగా తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంగమేశ్వర స్వామి అభిషేకం చేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది . అనంతరం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మాట్లాడుతూ.....కోరిన కోరికలు నెరవేర్చే శ్రీ సంగమేశ్వర శివాలయం ఏదైనా మొక్కిన వెంటనే తీర్చే శక్తి గల స్వామి అని అందుకు భక్తులు కూడా పెద్ద ఎత్తున ప్రతి సోమవారం ఎవరో ఒకరు అన్నదాన కార్యక్రమం నిర్వచించడం జరిగింది అని డిపో మేనేజర్ మల్లేషయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ అధికారులు తోట అంజన్న, మావినెల్లి శంకరన్న శంకరన్న. సంగయ్య స్వామి. వెలుగొట్ల మహేష్ బసప్ప. గోపి సెట్. నందు. పాండు, నాగమణి. తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మొక్కలు నాటుదాం భావి తరాలకు పర్యావరణాన్ని అందిద్దాం : ఎండిఆర్ ఫౌండేషన్



%ళి%సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ - వాస్తవ తెలంగాణ ప్రతినిధి : జహీరాబాద్. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పటాన్ చెరు మాజీ జడ్పీటీసీ, లయన్స్ క్లబ్ (ఏంజెఎఫ్) మాదిరి జైపాల్ ముదిరాజ్ అన్నారు. ఎండిఆర్ ఫౌండేషన్ కో- ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారి ఆధ్వర్యంలో ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీ, న్యూ మార్కెట్ రోడ్డులో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, భావి తరాలకు పచ్చదనాన్ని బహుమతిగా అందించాలని వారు పిలుపునిచ్చారు. అడవుల నరికివేత, రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం వల్ల భూతాపం పెరిగిపోతోందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూమి మీద జీవరాశి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని వివరించారు. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి దేవేందర్ రాజు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సపనదేవ్, ప్రతాప్, ప్రకాష్ రావు, సాయి తేజ, వెంకటేశ్వర్లు, మతీన్, నరేష్, రాజన్ సింగ్ గారు, ఎండిఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు మరియు ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



# మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తాం - ప్రధాని మోదీ



దిలీ వాస్తవ తెలంగాణ : కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనంలో 18వ లోక్‌సభ సమావేశమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతం పలికారు.'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు రేపటితో 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు.

# జూనియర్ డాక్టర్ల నిరవధిక సమ్మె..



### సర్కారు దవాఖానల్లో నిలిచిన వైద్య సేవలు

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల విధులను బహిష్కరించారు. దీంతో ఓపీ సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డ్ డ్యూటీలు నిలిచిపోయాయి. తమ డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు తగ్గేది లేదని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. దాదాపు 4 వేల మంది సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. స్టయిఫండ్ చెల్లింపులతోపాటు 8 డిమాండ్లు పరిష్కరించాలని ఈ నెల 19న ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చామన్నారు. గత నాలుగు రోజులుగా నిరసన తెలుపుతున్నప్పటికీ వైద్యశాఖ మంత్రి కానీ, ప్రభుత్వం కానీ పట్టించుకోలేదని జూడాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నిరవధిక సమ్మెకు దిగామన్నారు. గత నెల 2 0న కూడా ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. 21న ఉన్నతాధికారులు చర్చలు జరిపి హామీ ఇవ్వటంతో సమ్మె విరమించారు. నెల గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవటంతో ఈ నెల 19న మరోసారి సమ్మె నోటీసు ఇచ్చారు. మరుసటి రోజు నుంచి తమ నిరసనను వివిధ రూపాల్లో తెలియజేశారు. నల్ల రిబ్బన్లు, డ్రెస్ వేసుకొని విధులకు హాజరుకావటం వంటివి చేపట్టారు. ఆదివారం కండ్లకు నల్లగంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అయినా ఉన్నతాధికారులు స్పందించలేదు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా పట్టించుకోలేదు. దీంతో తాము నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్టు స్పష్టం చేశారు.

**జూనియర్ డాక్టర్ల డిమాండ్లు ఇవే..**

**ప్రతి నెల 10వ తేదీలోగా స్టైపెండ్ జమచేసేలా గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలి. సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెండ్లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం ఇవ్వాలి.**

**పదేండ్లు పూర్తయిన నేపథ్యంలో ఎంబీబీఎస్ సీట్లలో 15 శాతం ఉమ్మడి కోటాను తెలంగాణ విద్యార్థులకే దక్కేలా ఉత్తర్వులు ఇవ్వాలి. ప్రభుత్వ దవాఖానల్లో భద్రతపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. పోలీసులతో భద్రత కల్పించాలి. హాస్టల్ భవనాలను నిర్మించకపోవటంతో పీజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలి. ఉస్మానియా దవాఖానకు కొత్త భవనం నిర్మించాలి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి. కాకతీయ మెడికల్ కాలేజీ క్యాంపస్‌లో అంతర్గత రోడ్లు వేయాలి.**

### విద్యాశాఖ మంత్రిగా

# బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్



అమరావతి - వాస్తవ తెలంగాణ : విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టేందుకు సెక్రటేరియట్‌కు వచ్చిన లోకేష్‌కు దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఛాంబర్లోకి లోకేష్ అడుగు పెట్టారు. ఛాంబర్లో లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకోబోతూ ఛాంబర్లోని తన చైర్ వద్దకు వెళ్లిన లోకేష్‌కు చైర్‌పై టవల్ వేసి ఉండటం కనిపించింది. టవల్‌ను స్వయంగా తీసేసిన లోకేష్.. ఛాంబర్లోనే కాదు.. ఎక్కడైనా సరే తన కోసం ప్రత్యేకంగా టవల్స్ వేసిన చైర్లు ఉంచొద్దని అధికారులకు సూచించారు. అందరితో సమానంగానే తననూ చూడాలని ఆదేశించారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్‌కు కలిసి విద్యా శాఖ, ఐటీ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పలువురు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సైతం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు రుణమాఫీకి పేటెంట్ కాంగ్రెస్ పార్టీయే

**- రైతు రుణమాఫీపై మంత్రివర్గ నిర్ణయం చరిత్రాత్మకం....!**

**- సీఎం రేవంత్ రెడ్డికీ ప్రత్యేక ధన్యవాదాలు**

**- కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: జహీరాబాద్ డిసెంబర్ 12 - 2018 నాటి నుంచి డిసెంబర్ 09- 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రైతులు తీసుకున్న రుణాలను 15 ఆగస్టు లోపే రూ.2 లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, సారథ్యంలో మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాథోడ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగానే రైతు రుణాలకు ఏకకాలంలో రూ.2లక్షల రుణాలను అధికారంలో వచ్చిన కొద్దీ రోజుల్లోనే మాఫీ చేస్తామని చెప్పిన విదంగా మొన్నటి మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుని రైతులపై చిత్తశుద్ధి కలిగి ఉన్న పార్టీ ప్రభుత్వం ఏదైనా ఉన్నదంటే అది కాంగ్రెస్ పార్టీయే అని నిరూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చరిత్ర పునరావృతం అవుతుంది..



అధికారంలో ఉన్నవారికంటే బలంగా ప్రజల శక్తి: కేటీఆర్

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : చరిత్ర పునరావృతం అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( అన్నారు. అధికారంలో ఉన్నవారికంటే ప్రజల శక్తి ఎప్పుడూ బలంగా ఉంటుందని చెప్పారు. 2004-06 మధ్య కూడా తమ పార్టీ నుంచి ఫిరాయింపులు జరిగాయని, ప్రజాఉద్యమం ఉధృతంతో తెలంగాణ గట్టిగా స్పందించిందని చెప్పారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తలవంచక తప్పలేదనిన్నారు. చరిత్ర మళ్లీ పునరావృతం అవుతుందంటూ పార్టీ ఫిరాయింపులపై ఎక్స్ వేదికగా స్పందించారు.

## నెహ్రూ నగర్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి




**రామంతాపూర్, జూన్ 24(వాస్తవ తెలంగాణ ):**రామంతాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నీ కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నెహ్రూ నగర్ లో అధికారులతో కలిసి పర్యటించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,బి ఆర్ ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కాసం మహిపాల్ రెడ్డి, సంక్షేమ సంఘం ప్రతినిధులు జి.నర్సింగ్ రావు,కృష్ణ ముదిరాజ్,కొంపల్లి ఉపేందర్,తుట్ నరసింహ, బాలకృష్ణ గౌడ్,రాము,సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం: పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, జూన్ 24(వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్ కాలనీ సంబంధించిన జి .సంవృత్తి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ తెలియజేయడంతో...అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూ.2,50,000 లు మంజూరు చేయించి, సోమవారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని వెల్లడించారు. తన వద్దకు సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్వతాలు ,బజారు జగన్నాథ్ గౌడ్ ,విట్టల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్, జూన్ 24(వాస్తవ తెలంగాణ ):**భారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఉప్పల్ గ్రామానికి తలమాణికమైన మహాత్మా గాంధీ విగ్రహం పునర్నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. భారత యువజన సంఘం నిధులతో పెడస్టల్ నిర్మాణం పనులు చేపట్టారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత యువజన సంఘం ఉప్పల్ కే తలమానికంగా నిలుస్తుంది అన్నారు. భారత యువజన సంఘం చేపట్టే పనులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారత యువజన సంఘం అధ్యక్షులు బజార్ అర్జున్ గౌడ్, గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి, దుబ్బా నరసింహారెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, మేకల హనుమంత్ రెడ్డి,బజార్ మురళీకృష్ణ గౌడ్, సల్ల రాజిరెడ్డి, సల్ల వీరారెడ్డి, ఎండీ మున్నా, అర్జున్ రెడ్డి, ముష్యం శ్రీనివాస్, పల్లె రాజ్‌కుమార్ గౌడ్, రాజవర్ధన్ గుప్తా, సుధాకర్ శెట్టి, రంగ భాస్కర్, మేకల మధుసూధన్ రెడ్డి, ఏసూరి యాదగిరి, జెట్టా కిషోర్, ఆకుల మహేందర్, బన్నాల ప్రవీణ్ , కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, శ్రవణ్, బుచ్చిరెడ్డి, చంద్రకాంత్, హరికృష్ణ, లింగాల ఐలేష్, జి ఐలేష్, సంఘం గవర్నింగ్ సభ్యులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి : డివిజన్ జి.ఎం పి సంతోష్ కుమార్




**ఉప్పల్, జూన్ 24(వాస్తవ తెలంగాణ ):** ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి బీరప్ప గడ్డ డివిజన్ జనరల్ మేనేజర్ పి. సంతోష్ కుమార్ పేర్కొన్నారు.ఉప్పల్ జలమండలి బీరప్ప గడ్డ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి మొత్తం 15 ఫిర్యాదులు స్వీకరించారు. చిలుకానగర్,ఆదర్శనగర్ ప్రాంతాల్లో మంచినీటి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని జల్లి మోహన్, డివిజన్ మాజీ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, కొంపల్లి రవీందర్ తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎం సంతోష్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో మురుగునీరు మంచినీటి సమస్యలపై వచ్చిన వాటిని త్వరగా పరిష్కరిస్తామని వెల్లడించారు. ఎక్కువగా లో ప్రెజర్, డ్రైనేజీ పొంగడం లాంటి లాంటి సమస్యలు అధికంగా వచ్చాయని, అనేక ప్రాంతాల్లో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ వేయడానికి ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ రావడం వల్ల పనులు ఆలస్యం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిజిఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్లు కె.సత్యనారాయణ, మహమ్మద్ అసిఫ్ అలీ, పల్లె రవీందర్ లతోపాటు కైలాసగిరి, నాచారం, తదితర ప్రాంతాల మేనేజర్లు పాల్గొన్నారు.

# టీఎక్స్ హాస్పిటల్ కిచెన్ అపరిశు భ్రతపై 50 వేల జరిమానా

-ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు





**ఉప్పల్, జూన్ 24(వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ లోని టిఎక్స్ హాస్పిటల్ లో సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో హాస్పటల్ పేషెంట్లకు సప్లై చేయడానికి రోజు ఉపయోగించి కిచెన్ ను తనిఖీ చేయగా కిచెన్ అపరిశుభ్రంగా ఉ ఒడడం, కిచెన్ వెంటిలేషన్ సిస్టం సరిగా లేనందున 50 వేల రూపాయలు జరిమానా విధించారు. వివిధ హొటల్స్, ఫంక్షన్ హాల్స్ హొటల్ లను తనిఖీ చేయాలని సంబంధిత పారిశుద్ధ్య విభాగం సెక్షన్ హెడ్ చందన, శానిటరీ ఇన్స్పెక్టర్లని ఆదేశించినారు. ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పాటించని నిబంధనలను పాటించని హొటల్స్, హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఆహార పదార్థాలను తినుబండారాలను తయారు చేసే వివిధ రకాల హొటల్లు, బేకరీలు స్వీట్ హౌస్ లు,ఫంక్షన్ హాల్ లో లాడ్జింగ్లు, టిఫిన్ సెంటర్లో వాళ్లకు పారిశుద్ధ్య నిబంధనలు పాటించని వాటిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తాచెదారాన్ని, గార్బేజ్ ని మున్సిపల్ స్వచ్ఛ ఆటో వారికి ఇవ్వవలసిందిగా అందుకు ప్రతినెల స్వచ్ఛ ఆటో వారి సేవలకు డబ్బు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున ఆహార పదార్థాలు శుచిగా శుభ్రంగా వేడివేడిగా కస్టమర్లకు అందించాలని ఎవరు కూడా నిలువ ఉండే ట్టుగా ఆహార పదార్థాలు ఉండకూడదని నిలువ ఉంచిన పాచి ఆహార పదార్థాలను కస్టమర్లకు సప్లై చేయకూడదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మంచినీరు, మురుగునీటి సమస్యలను పరిష్కరించాలి: కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




**హబ్సిగూడ, జూన్ 24 (వాస్తవ తెలంగాణ ):**డివిజన్ లో నెలకొన్న మంచినీరు, మురుగునీరు సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ ను కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్లోని మంచినీరు లో ప్రెజర్ తో వస్తున్నాయని, కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు కలిసి సరఫరా జరుగుతుందని జియం దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ పొంగుతున్న కాలనీల వివరాలను జిఎం సంతోష్ కుమార్ కు అందజేశారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కడగకుండా చూడాలని ఆమె కోరారు. మంచినీటి సరఫరా సరిగ్గా లేని ప్రాంతాల్లో కొత్త పైపులైన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి మధురానగర్ గుప్తా గార్డెన్ కొత్త అపార్ట్మెంట్ దగ్గర సమస్యను సమస్యను వివరించారు. జలమండలి ఏ.ఈ. పల్లె రవీందర్, మహమ్మద్ అసిఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ట్రాఫిక్ సిఐగా లక్ష్మీ మాధవి బాధ్యతల స్వీకరణ



**ఉప్పల్, జూన్ 24(వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా లక్ష్మీ మాధవి ఉప్పల్ లోని ట్రాఫిక్ కార్యాలయంలో సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సిసిఎస్ లో పనిచేసిన ఆమె ఎన్నికల సమయంలో రాచకొండ కమీషనరేట్ కు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేసిన లక్ష్మీ మాధవి ట్రాఫిక్ సిఐ గా ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ ట్రాఫిక్ సిఐ గా పని చేసిన వెంకట్ రెడ్డి సైబర్ క్రైమ్ కు బదిలీ అయ్యారు. పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా లక్ష్మీ మాధవి మాట్లాడుతూ ఉప్పల్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. సిబ్బంది సహకారంతో ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల




**శివ్వంపేట - వాస్తవ తెలంగాణ న్యూస్:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ అందరం కలిసి ఆదివారం నాచారం టెంపుల్ వద్ద సమావేశం నిర్వహించాము. అందులో భాగంగా జులై నెల 7వ తేదీన ప్రతి ఒక్కరూ హాజరు కావాలని గెట్ గెదర్ ప్రోగ్రామ్ నిర్వించబడును. ఒక్కప్పుడు నేను ఇదే పాఠశాలలో చదువు కున్నాము. అందుకు నా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎన్నటికీ మరువనని పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, భవిష్యత్తులో కూడా సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చాము. ప్రతిఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకమని,ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమేనని, అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు..వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి అని పేర్కొన్నారు. అందులోభాగంగా 1988-89 విద్యార్థి విద్యార్థినిలు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనీ అందరూ వారి వారి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 35 సంవత్సరాల తరువాత కలుసుకోవడం విశేషం.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న

## డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 24 వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం పరిధిలో చాప్ట కె గ్రామం లో హనుమాన్ దేవాలయంలో నవగ్రహ దేవతల విగ్రహ ప్రతిష్టాపనలో అభిషేకం పూజలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి ముందుగా నూతన నవగ్రహ అభిషేకం పూజలో పాల్గొని గ్రామ ప్రజల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తు రెడ్డి వార్డ్ సభ్యులు. నారాయణ్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్. నారాయణ రెడ్డి. ప్రశాంత్. శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు .తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**ఖమ్మం - వాస్తవ తెలంగాణ :** ఈ రోజు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ రైతు రుణమాఫీ కి ఆమోదం తెలిపిన సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారి క్యాంప్ ఆఫీస్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ గారు,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గారు,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వీరభద్రమ్ గారు,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ రావు గారు,కార్పొరేటర్ లు కామర్తపు మురళి గారు, దుద్దు కురి వెంకటేశ్వర్లు గారు,సైదులు గారు,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ గారు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది





# నటరాజ పూజలో పాల్గొన్న ఎంపీపీ శ్రీనివాస్

**కూసుమంచి - సుదినం:** ప్రాచీన నైపుణ్య కళ కోలాట బృందంతో నటరాజ స్వామి పూజలో పాల్గొన్న కూసుమంచి మండలం ఎంపీపీగొరిల్ల పాడు తండా గ్రామంలోని కోలాట బృందం కళాకారుల పిలుపుమేరకు ఈరోజు తండలోని కళా నైపుణ్యా ప్రదర్శన స్థలంలో కోలాట బృందంతో కలిసి కళ నాట్య ఆరాధ్య దైవం నటరాజ స్వామి వారి పూజలో పాల్గొన్న కూసుమంచి మండల ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్

# నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## మల్లయ్య గూడెం మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

కూసుమంచి - వాస్తవ తెలంగాణ :కూసుమంచి మండలంలోని మల్లాయగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ చిలకల లక్ష్మమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వారి కుటుంబాన్ని పరామర్శించి చిలకల లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబాన్ని ఓదార్చారు సంతాప సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాజీ ఎంపీపీ పలువురు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ వర్కర్లపెండింగ్ బిల్లులు వెంటనేచెల్లించాలి

ఖమ్మం - సుదినం: గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి రావలసిన జీతాలను తక్షణమే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు వైరా ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారంమండల ప్రజాపరిషత్తు అధికారికి ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టు యు వైరా ఏరియా కార్యదర్శి ఎల్లదండి బాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి జీతాలు రాకపోవటం వలన కార్మికులు అర్ధాకలితో జీవిస్తున్నారని, అనారోగ్యం సంభవిస్తే హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవడానికి చేతిలో డబ్బులు లేవని, పిల్లలను చదివించుకోవటానికి కూడా చేతిలో డబ్బులు లేని పరిస్థితి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, పరికరాలను అందుబాటులో ఉంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి వై పుల్లయ్య,కుదురుపాక దర్గయ్య,గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.కుదురుపాక దర్గయ్య వైరా ఏరియా కమిటీ నాయకులు భారత కార్మిక సంఘాల సమాఖ్య



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక వసతులు కల్పించి అర్హులకు తక్షణమే అందించాలి

## ఎన్ వి రాకేష్ మాస్ లైన్ సంయుక్త మండల సహాయ కార్యదర్శి




కూసుమంచి - వాస్తవ తెలంగాణ :ప్రారంభ దశలోనే శిథిలావస్థలో పూర్తయి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మరమ్మతులు మౌలిక వసతులు కల్పించి అర్హులకు తక్షణమే అందజేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం లోనిపింజరమడుగు,ముచ్చర్ల గ్రామాలలో గత తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబల్ బెడ్ రూమ్స్ లు ఏండ్ల తరబడి నిర్మాణ పనులు చేపట్టి, నిర్మాణం పూర్తయి సంవత్సరం అవుతున్న గాని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు పంపిణీ చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తయిన సంవత్సరంలోనే డబుల్ బెడ్ రూమ్హౌఇండ్ల శిథిలావస్థకు చేరాయి నిర్మాణంలో కాంట్రాక్టర్ అధికారులుహౌనాణ్యతా ప్రమాణాలు పాటించకకుండా నాసిరకంగా నిర్మించడం వల్ల పెద్ద పెద్ద పగుళ్ళు వచ్చి గోడలు నెర్రెలు బారి ఎప్పుడు కూలిపోతాయో తెలియని స్థితిలో ఉన్నాయని,కనీసం నేటి వరకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు హౌకనీస మౌలిక వసతులు కిటికీలు, తలుపులు,కరెంటు, నీళ్లు, సైడ్ డ్రైనేజీ,రోడ్ల సౌకర్యంహౌకూడా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు , ప్రజా ప్రతినిధులు,స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య జోక్యం చేసుకొని ఇప్పటికైనా తక్షణమే స్పందించి నాసిరకంగా మ నిర్మాణం చేసిన డబల్ బెడ్ రూమ్ లకు మరమ్మత్తులు చేసి కనీస వసతులు కల్పించి అర్హులైన నిరుపేదలకు అందించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన అన్నారు.

# పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలి

## కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి



సూర్యాపేట టౌన్, జూన్ 24 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట కుడకుడ గ్రామ శివారు మరియు నేరేడుచర్లలో గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజల ఇంటి స్థలాలకు శాశ్వత పట్టాలి ఇచ్చి వారి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతూ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి నిలువ నీడలేని నిరుపేదలు కుడకుడ గ్రామం చివేముల మండలం సూర్యాపేట జిల్లా సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమిలో, మరియు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గల 243 244 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆనేక మార్లు గుడిసెలను తొలగించి పేదల పైన మాపైన అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ మాఫియాకు కట్టబెట్టాలని చూస్తే కేసులకు ఏమాత్రం భయపడకుండా టిఆర్ఎస్ గుండాలని కొంతమంది ఎదిరించి తిరిగి అదే స్థలంలో గుడిసెలు వేసుకొని పేదలు జీవిస్తున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి పేదవాడికి ఇంటి స్థలం మరియు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తానని హామీ ఇచ్చారు అందులో భాగంగానే మా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, జిల్లా మంత్రి ఎన్, ఉత్తంకుమార్ రెడ్డి గారికి మరియు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది , సీఎం క్యాంప్ ఆఫీసు నుండి కలెక్టర్ ఎంక్వయిరీ చేసి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని లెటర్ పంపించారు కానీ రెవిన్యూ అధికారుల నుండి ఈరోజు వరకు ఎలాంటి స్పందన లేదు కాబట్టి ఈరోజు పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారిని కలిసి సోషియో ఎకానమీ సర్వే జరిపి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలకు పట్టాలి ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, హుజూర్నగర్ పార్టీ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య ,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎస్కె హుస్సేన్, పీ . వై.ల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్ పిఓడబ్ల్యు సహాయ కార్యదర్శి సూరం రేణుక పార్టీ నాయకులు సయ్యద్, పావని, లక్ష్మీ, శ్యామల సత్యక్క మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి వెంటనే రుణమాఫీ చేయాలి.

## సబ్సిడీకిఎరువులు,విత్తనాలు,పురుగుల మందులు ఇవ్వాలి.

## రైతు బంధు రైతుల అకౌంట్ ల లో వెంటనే జమ చేయాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్



సూర్యాపేట టౌన్, జూన్ 24( వాస్తవ తెలంగాణ న్యూస్ ): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీని వెంటనే నిలబెట్టుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట్ నరసింహ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిఆరు నెలలు అవుతున్నప్పటికీ ఇచ్చిన హామీల అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఖరీఫ్ లో రైతాంగానికి కావలసిన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులుసబ్సిడీ ధరకురైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతాంగం పెట్టుబడికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలోరైతుబంధు జమ చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించిన టీఎస్ జెఏ నాయకులు**

**మా డిమాండ్లన్నీ నెరవేర్చేంతవరకు పోరాటం కొనసాగిస్తాము**

**అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**



సూర్యాపేట టౌన్, జూన్ 24 (వాస్తవ తెలంగాణ న్యూస్) :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా రంగంలో కొనసాగుతున్న 27 వేల మంది జర్నలిస్టుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ....కనీసం ఐదు సంవత్సరాలకు పైబడి సీనియార్టీ ఉండి వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఐదు సంవత్సరాల పైబడి వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ స్థలంలో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఏ ప్రాంతంలో పనిచేసినప్పటికీ ఆ జర్నలిస్టు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా పోలీస్ శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూడాలని యాదగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రతి జర్నలిస్టుకు 25 లక్షల ఉచిత ప్రమాద భీమా ఇవ్వాలని కోరారు. వృత్తిలో కొనసాగుతూ మరణించిన జర్నలిస్టు కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ఇవ్వడంతో పాటు ఆ జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలని కలెక్టర్ కు అందించిన వినతి పత్రంలో పొందుపరిచారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు ఎంతో కాలంగా సేవ చేస్తూ ఇదే వృత్తిలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఏడాదికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు,ఉచిత విద్యుత్తు ప్రతిరోజు లీటర్ పెట్రోల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సొంతభవనాలు లేని ప్రాంతంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించి ఇవ్వాలని యాదగిరి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ప్రతి జర్నలిస్టు పిల్లలకు అన్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలని దీన్ని సంబంధిత శాఖ అధికారులే ఆర్గనైజింగ్ చేయాలని కోరారు. విశ్రాంత జర్నలిస్టులకు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులకు నెలకు పదివేల రూపాయలు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్లన్నీ నెరవేర్చేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలను గూర్చి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగంపల్లి నాగబాబు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టే నాగరాజు యాదవ్,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బరిగెల విజయ్ కుమార్, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు చిలుక సైదులు, హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు మాతంగి రవి, సూర్యాపేట నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్,సూర్యాపేట పట్టణ ఉపాధ్యక్షుడు తప్పి అనిల్,అసోసియేషన్ సభ్యులు వల్దాసు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ధర్నాలో అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి.

## జూన్ 26 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై జరుగు

## .నెమ్మాది వెంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి



సూర్యాపేట టౌన్,జూన్ 24 (వాస్తవ తెలంగాణ న్యూస్) : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు కొరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జూన్ 26 న జరుగు ధర్నాలో జిల్లాల్లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు..సోమవారం నాడు సీఐటీయూ జిల్లా కార్యాలయం లో జరిగిన సీఐటీయూ జిల్లా కమిటి సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వము గ్రామ పంచాయతీ కార్మికులను నిర్లక్ష్యం చేయడం వల్ల ఆ ప్రభుత్వాన్ని కి వ్యతిరేకంగా పని చేసిన గ్రామ పంచాయతీ కార్మికులను ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వము కూడ అదే పద్ధతుల్లో నెల నెలా వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని దీంతో యాడాది కాలం గా వేతనాలు అందక పూట గడవక కార్మికులు పస్తులతో పని చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు.. గ్రామ పంచాయతీ సర్పంచ్ లు తమ కాలం ముగిస్తుందని వచ్చిన వేతన బిల్లులు కూడా డ్రా చేసుకొని కార్మికుల కథుపు కొట్టారని అయన విమర్శించారు..వేతనాలు అందడం లేదని ఏ ఒక్క రోజు పని మానేసిన గ్రామ సీమలు కంపు తో నిండుతాయని దీంతో ప్రజలు అనారోగ్యంతో బాధ పడుతారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు...తక్కువ వేతనం తో ఎక్కువగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని, లెకుంటే దీర్ఘ కాలిక నిరవధిక సమ్మెకు కూడ వెళ్లేందుకు సిద్ధ పడతారని నెమ్మాది హెచ్చరించారు..అలాగే మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరి వైజ్ గా వేతనాలు పెంచాలని, నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు...ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్ష వహించగా సీఐటీయూ నాయకురాలు చేరుకు యాకలక్ష్మి, యల్కా సోమన్న, బుర్ర శ్రీనివాస్, అనంత ప్రకాశ్ ఎం ముత్యాలు, రన్ మియా, వరలక్ష్మి, వజ్జేసైదులు, బి.రామూర్తి, స్వరాజ్యం,తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30వ తారీఖున 136వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం: పోతుగంటి వీరాచారి



సూర్యాపేట టౌన్,జూన్ 24 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ఈనెల 30వ తారీకు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరుగు సూర్యాపేటలో జరుగు 136వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం. ఈ కార్యక్రమానికి రావలసిందిగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి, కన్వీనర్ హమీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ, ఉపాధ్యక్షుడు గుండెపురి ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# లిసూర్యాపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్

## శాంతిభద్రత రక్షణ, పౌరుల రక్షణ లక్ష్యం





సూర్యాపేట టౌన్, జూన్ 24 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సన్ ప్రీత్ సింగ్ ఐ పీ ఎస్ , ఎస్పి సూర్యాపేట జిల్లా.గౌరవ వందనంతో చేసి పుష్పగుచ్చం తో స్వాగతం తెలిపిన అడ్మిన్ అదనపు ఎస్పి .నాగేశ్వరరావు, అర్మ్డ్ అధనపు ఎస్పి .జనార్ధన్ రెడ్డి, లు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, శ్రీనివాస రావు. ఇన్స్పెక్టర్ లు, లు.బాధ్యతలు స్వీకరించిన అంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రత రక్షణ, పౌరుల రక్షణకు జిల్లా పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తుంది అని తెలిపినారు. జిల్లా లో నేరాల తీరుతెన్నులు, సమస్యలపై ఎక్కువగా దృష్టి పెట్టి వాటి నివారణకు కృషి చేస్తాం అన్నారు. జిల్లా లో నేరాల రకాలు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచుతాం, పెట్రోలింగ్ పటిష్టంగా చేస్తాం, ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్ నిర్వహిస్తాం అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల రక్షణ, అక్రమ కార్యకలాపాల నివారణ, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తాము అని అన్నారు. జాతీయ రహదారి ఎక్కువగా ఉన్నది ప్రమాదాలు జరగకుండా పని చేస్తాం అన్నారు. యువత నేరాలకు పాల్పడకుండా అవగాహన కల్పిస్తాం అన్నారు.అనంతరం అదనపు ఎస్పి నాగేశ్వరరావు తో కలిసి జిల్లాలో ఉన్న %ఇన్స్పా% లు, %జ×% లు, %హా×% లతో సమావేశం నిర్వహించారు ప్రజలకు పోలీసు సేవలు అందించడంలో పలు ఆదేశాలు ఇచ్చారు. సిబ్బంది అందరూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి, విజువల్ పోలీసింగ్, స్నేహపూర్వక నిర్వహించాలి. పిర్యాదుదారులకు, బాధితుల బరోసా కల్పించాలి అన్నారు. రౌడీ, సస్పెక్ట్ షీట్స్ ఉన్న వారి కదలికలు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలి. పెట్రోలింగ్ పకడ్బందీగా చేయాలనీ ఆదేశించారు, సూర్యాపేట జిల్లా ఆంధ్రా రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా, ముఖ ద్వారంగా ఉన్నందున నిఘా కట్టుదిట్టంగా ఉండాలి అని అక్రమ రావణా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పని చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి, యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా ఫోకస్ పెట్టాలి, గంజాయి వినియోగం, సరఫరా లేకుండా క్షేత్ర స్థాయిలో నిర్మూలించాలని సూచించారు. రాత్రి వేళ రోడ్లపై ఆకతాయిలను, అనవసరంగా తిరిగే వారిని అదుపు చేయాలి. రాత్రి సమయంలో షాప్స్, వ్యాపారాల నిర్వహణ కు సమయపాలన పాటించెలా ప్రణాళిక అమలుచేయాలని అన్నారు.

# పలు కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి



సుదినం– రిపోర్టర్ మల్కాజిగిరి: మల్కాజగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ (141 వ) ఓల్డ్ మిర్జల్ గుడా , శ్రీనివాస్ నగర్, రాజా నగర్ వెంకటాద్రి నగర్, పరిసర ముంపు లోతట్టు ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కాలనీవాసులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డినిన్నటి అకాల వర్షం కారణంగా పలు వరద ముంపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి మురుగునీరు చేరి దుర్గంధం వస్తుండడంతో కొందరు ఇండ్లను ఖాళీ చేసి వెళ్ళిపోతున్న పరిస్థితి నెలకొన్నది. మీర్జాల్ గుడా నుండి రాజ శ్రీనివాస్ నగర్ లో బాక్స్ డ్రెయిన్ (నాలా) పనులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అసంపూర్ణంగా ఉన్న బాక్స్ డ్రైన్ ను , చెత్త వ్యర్థాలు తొలగించకపోవడం, చెట్టుకొమ్మలు తొలగించకపోవడం, విద్యుత్ స్తంభాలను తొలగించకపోవడం, అధికారులకు ముందస్తు సమాచారం ఉన్న కార్యక్రమంలో పాల్గొనక పోవడం, వంటి సమస్యలను చూసి చలించి అక్కడికక్కడే స్థానిక కార్పొరేటర్ బస్తి కాలనీ వాసులతో కలిసి ధర్నా చేపట్టి నిరసన తెలియజేశారు.జిహెచ్ఎంసి అధికారులకి ముందస్తుగా నా పర్యటన వివరాలను తెలియచేసినపట్టికి శెలవులుపై వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు.గతంలో పలు మార్లు మల్కాజిగిరి నియోజకవర్గం పరిదిలో ప్రతి సమస్యల పరిష్కారం కోసం జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ నుండి కింది స్థాయి అధికారులు వరుకు ఎన్ని వినతులు ఇచ్చిన ఫలితం శూన్యం. ఎమ్మెల్యే గతంలో ఎన్ని వినతులు ఇచ్చిన అధికార్ల నిర్లక్ష్యం అలసత్వం పై తీవ్ర ఆవేదనకి గురి చేస్తుందన్నారు. పజలను ఇబ్బందులు పెట్టడమే ప్రజాపరిపాలన అని తెలంగాణ సీఎం నీ ప్రశ్నించారు. పొద్దున నుండి జిహెచ్ఎంసి కార్యాలయం పరిదిలో అధికారులు అందుబాటులో లేకపోవడం గమనార్హం...దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై అధికార్లు చర్యలపై ఉపక్రమించకపోతే ఈ నిరసనను ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ , బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు స్థానిక బస్తీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు.



గూడూరు, సుదినంబీ గూడూరు టౌన్ బిజెపి కార్యాలయంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పిచారు.ఈ కార్యక్రమంలో గూడూరు నగర మండల అధ్యక్షులు .. బాలకృష్ణ నాయుడు, ఉపాధ్యక్షులు.. ఐ సురేష్ బాబు, జీవీ నాయుడు, ప్రధాని కార్యదర్శులు... గుంజి శ్రీనివాసరావు, వీరి బోయిన వెంకటేష్ యాదవ్, బిజెపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, నగర్ ఓబీసీ అధ్యక్షులు.. కటకాల సురేష్, నగర కార్యదర్శి చిట్టి, నగర మాజీ కిషన్ మోర్చా అధ్యక్షులు.. నరహర రెడ్డి, బిజెపి నాయకులు.. వాసు నాయుడు, అక్బర్ , ప్రసాద్, ఎం కృష్ణ, గోపాల్ యాదవ్ పాల్గొన్నారు

# జక్కంరెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

## లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్

బీటెక్ విద్యార్థి వైద్యం కోసం రూ. 40 వేలు అందజేత.

నగదు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు.



గూడూరు :(వాస్తవ తెలంగాణ ):సీనియర్ లయన్ జక్కంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ అన్నారు. సోమవారం గూడూరు డీఎస్ఆర్ కమ్యూనిటీ ఆడిటోరియంలో బీటెక్ విద్యార్థి వైద్య ఖర్చులకు లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి 40వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఓజిలి మండలం పెద్ద పరియ గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి బుస్సారెడ్డి రేవంత్ రెడ్డి ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడిపోయాడన్నారు. దీంతో వెన్నముక దెబ్బతిందన్నారు. పేద విద్యార్థి వైద్యం కోసం లయన్స్ క్లబ్ తరపున 20వేలు, సీనియర్ లయన్ జక్కం రెడ్డి శ్రీనివాసులురెడ్డి 20వేల దాతృత్వం కలిపి 40 వేల రూపాయలను రేవంత్ రెడ్డి తండ్రి శ్రీనివాసులురెడ్డికి అందించామన్నారు. జక్కంరెడ్డి ఔదార్యం అభినందనీయమన్నారు. లయన్స క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, డిస్ట్రిక్ట్ చైర్మన్ మల్లెమాల మురళీరెడ్డి, వాకాటి రామ్మోహన్ రావు తదితరులు బీటెక్ విద్యార్థి రేవంత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సీనియర్ లయన్ జక్కంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మదనమేటి రమణయ్య, కల్యాణ్ సాయి, రూపేష్ రెడ్డి, వీరేంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా నిలిచిపోయిన గ్రామపంచాయతీ భవనాలు

## నిధులు లేక అసంపూర్తిగా పనులు.



తూప్రాన్ – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : గ్రామ పాలనలో కీలకమైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు, మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో 14 గ్రామం పంచాయతీలు ఉన్నాయి. గుండ్రెడ్డిపల్లి , నర్సంపల్లి, దాతర్ పల్లి, వెంకట రత్నాపూర్, వెంకటాయపల్లి, కోనాయిపల్లి (పి.బి), నర్సంపల్లి , వట్టూర్, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణనికి బిఆర్ఎస్ సర్కార్ రూ .20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి. ఆయా గ్రామాలలో పనులను ప్రారంభించారు. పలు గ్రామాల్లో స్లాబ్ వరకు పనులు పూర్తయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తూప్రాన్ మండలంలో ఒక్క మల్కాపూర్ గ్రామంలో మాత్రమే కొత్త పంచాయతీ భవన%శీ% పూర్తి అయ్యింది. ప్రభుత్వ పథకాలు. కార్యక్రమాల అమలు. గ్రామ పాలనకు జీపీలు దోహదపడుతున్నాయి . సర్పంచ్ తో పాటు గ్రామ కార్యదర్శికి ఓ గదిని కేటాయించారు. ఒక పెద్ద హాల్ కూడా అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు నిర్మిస్తున్నారు. వాటి మాదిరిగానే గుండ్రెడ్డిపల్లి. నర్సంపల్లి. దాతర్ పల్లి. వెంకట రత్నాపూర్. ఘనాపూర్. కోనైపల్లి (పి.బి). వెంకటాయపల్లి గ్రామాలలో పనులను ప్రారంభించారు. కానీ ఎన్నికల కోడ్ రావడం. నిధుల కొరతతొ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఎన్నికల కోడ్ ముగిసినందున కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అసంపూర్తిగా మిగిలిన పంచాయతీ భవనాలను పూర్తిచేసి జిపి భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పంచాయతీ రాజ్, ఇరిగేషన్ ఆర్ అండ్ బి అధికారులతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు సంగారెడ్డి లోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నిధులు మంజూరు అయిన పనులు వివరాలు వాటి పనుల యొక్క స్థాయిని సంబంధిత శాఖ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని రోడ్లు, పెండింగ్ పనులపై చర్చించి పెండింగ్లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పసల్వాది మంజీరా బ్రిడ్జి వద్ద చెక్ డాం నిర్మాణం త్వరలో పై చర్చించారు పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు, నియోజకవర్గం లోని చెక్ బ్యాంకులు గంగకత్వ లైనింగ్ పనులు నక్క వాగుపై చెక్ డాములు మల్కాపూర్ పెద్ద చెరువు పై వానకాలం దృష్టిలో ఉంచుకొని మరమ్మత్తులు చేయాలని సూచించారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని నారాయణరెడ్డి కాలనీ, నీటి ముంపుకు గురికాకుండా చూడాలని దూది బాయ్, మోసని కుంట చెరువులకు ఇబ్బందులు రాకుండా ముందుగానే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సింగర్ రైట్ కెనాల్ ను పెద్దాపూర్ వరకు పొడిగించాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే కోరారు.సదాశివపేట ఎంపీపీ బిల్డింగ్ పనుల యొక్క స్థాయి అడిగి తెలుసుకున్నారు నియోజకవర్గంలోని నూటికి నూరు శాతం అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో మొత్తం 21 బస్సు దావకానాలు మంజూరు కాగా అందులో ఆరు బస్సు దావకానల పనులు ప్రారంభం అయ్యాయని మరో అయిదు బస్సు దావకానల కోసం స్థలం చూస్తున్నట్లు ఎమ్మెల్యేకు అధికారులు వివరించారు. కంది మండల ప్రజా పరిషత్ ను నూతన కార్యాలయం కోసం ప్రతిపాదనను తయారు చేయడానికి సంబంధిత అధికారులకు సూచించారు నియోజకవర్గం లోని రోడ్లపై ప్యాచ్ పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు సదాశివపేట పట్టణంలోని కందకం రోడ్డుపై సెంట్రల్ లైనింగ్ వీటి పనులు పూర్తి చేయాలని సూచించారు సంగారెడ్డి ఐబి నుంచి బైపాస్ బసవేశ్వర స్టాచ్ వరకు ఫోర్ లైన్ రోడ్డు మరియు రాజంపేట రోడ్డు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి డిప్యూటీ ఈ పి ఆర్ దీపక్ డిప్యూటీ బాల గణేష్ డిప్యూటీ ఈ ఆర్ అండ్ బి రవీందర్ శశాంక్ కొండల్ రెడ్డి జివి శ్రీనివాస్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓను కలిసిన మంగంపేట గ్రామస్తులు




జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం మంగంపేట గ్రామస్తులు సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంతకుమారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలోని సర్వే నెంబర్ 55లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు, డంపు యార్డ్ కూల్చివేతలు, అదే విధంగా మంగంపేట గ్రామం నుంచి ఊట్ల గ్రామం వరకు లింకు రోడ్డు, పల్లె ప్రకృతి వనం ఆక్రమణలపై తక్షణమే విచారణ జరిపి తగువిధంగా చర్యలు తీసుకోవాలని అధికారిని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించండి కలెక్టర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 87 మంది తమ సమస్యలను కలెక్టర్కు విన్నవించారు ప్రజల నుంచి సమస్యలను ఓపిగ్గా విన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. వచ్చినటువంటి సమస్యలను పూర్తయ్యే వరకు ఓపిగ్గా పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# బాగా చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి

- కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి- ఘనంగా ప్రారంభమైన శ్రీ వాగ్దేవి హై స్కూల్జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:





విద్యార్థి దశ నుంచే బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వాగ్దేవి హై స్కూల్'ను కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశనుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు పాఠశాల యజమాన్యం తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యాసంస్థను ఏర్పాటు చేసిన చైర్మన్ ఉదయభాస్కర్ రెడ్డి ని చంద్రారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి , రమణారెడ్డి , ఉపాధ్యాయులు హరికృష్ణ రెడ్డి , వెంకట్ రావు , ప్రభు కుమార్ , శ్రీనివాస్ రావు , జావీద్ , నాగబాబు , ఉమామహేశ్వర్ , సింహాచలం , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి - టీయూటీఎఫ్

## పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలి ఉపాధ్యాయుల కలలను సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు...టీయూటీఎఫ్

శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మపాటిమీది రఘునందన్ రెడ్డి ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లను కలిసి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని, ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లకు సంబంధించిన పలు అంశాలపై ప్రాతినిధ్యం చేసారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా పరిశీలించి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తానని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మపాటిమీది రఘు నందన్ రెడ్డి ఎన్నో ఏళ్ల నుండి పదోన్నతులు బదిలీల కొరకు నిరీక్షిస్తున్న ఉపాధ్యాయుల కలలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా వ్యవస్థలో అత్యధిక సంఖ్యలో ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉన్నారని, సమాన అర్హతలు మరియు సీనియారిటీ ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులను కాదని సీనియారిటీ లేని ఉపాధ్యాయులతో పండిట్, పీఈటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని. గత ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఎస్జీటీ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సర్వీస్ నిబంధనలు సవరించడానికి ముందున్న ఖాళీలలో స్కూల్ అసిస్టెంట్ భాష పండితులు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులను నిబంధనల ప్రకారం ఎస్జిటి ఉపాధ్యాయులకు ఈ షెడ్యూల్ లోనే పదోన్నతులు కల్పించాలని, అదేవిధంగా 5571 పీఎస్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి ఇదే పదోన్నతుల్లో



వారికి కూడా పదోన్నతో కల్పించి ఎస్జీటీలకు పండిట్, పీఈటీలతో సమన్యాయం చేయాలని కోరారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు కూడా వెంటనే పదోన్నతులు బదిలీలు కల్పించాలని,పీఆర్సీ నివేదికను వీలైనంత తొందరగా తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, చాలా పాఠశాలల్లో స్వీపర్ పోస్టులు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని సర్వీస్ పర్సన్ లను వెంటనే నియమించాలని, డీఎస్సీ ఆలస్యం అయ్యే పక్షంలో విద్యా వాలంటీర్లను నిర్మించాలని కోరారు.

# ప్రభుత్వ కళాశాలల లోనే నాణ్యమైన విద్య తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్నప్రసాద్

సదాశివపేట – వాస్తవ తెలంగాణ న్యూస్: తారా ప్రభుత్వ కళాశాలగాలో దోస్తు మూడవ ఫేస్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏ కళాశాలలో లేని నూతన కోర్సులు తమ కళాశాలలో అందుబాటులోకి వచ్చాయని ,విద్యార్థులు దోస్త్ మూడవ ఫేస్ లో తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి వివిధ కోర్సులలో అడ్మిషన్స్ పొందవచ్చునని తెలిపినారు. తమ కళాశాలలో పిహెచ్డి వంటి ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండి ,అత్యధిక అనుభవమున్న అధ్యాపకులచే బోధన జరుగుచున్నదని, అదే విధంగా విద్యార్థులు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వంటి వాటి ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి తమ కళాశాల అవకాశము కల్పిస్తుందని విద్యార్థులు దీనిని గమనించి తమ కళాశాలలో అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపినారు. దోస్తు మూడవ ఫేస్ అడ్మిషన్లు జూలై రెండవ తేదీ వరకు జరుగుతాయని, మూడవ తేదీ వరకు కళాశాలల ఆప్షన్లు పెట్టుకోవచ్చునని, ఈ కళాశాల ఆప్షన్లో తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని కోరినారు. తమ కళాశాలలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏ కళాశాలలో లేనివిధంగా బి.ఎస్సి. ( ఫార్మా),, బి. బి. ఏ. (రిటైలింగ్) వంటి నూతన కోర్సులతోపాటు బీ.సీ.ఏ, బి. బి. ఏ. (జనరల్), బీ.కాం. (కంప్యూటర్ సైన్స్), బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బీ.ఎస్సీ. లైఫ్ సైన్స్ మరియు బి.ఏ. లలో వివిధ రకాలైన అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, తమ కళాశాల లో అధునాతన కంప్యూటర్ లాబరేటరీ, పూర్తి సదుపాయము కలిగిన లైబ్రరీ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, వీటిని గమనించి విద్యార్థులు దోస్తులు మూడవ ఫేసులో తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపినారు. తమ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకి స్కాలర్షిప్ సౌకర్యముతో



పాటు అవసరమైనటువంటి వారికి హాస్టల్ సదుపాయాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. ప్రైవేటు కళాశాలలో కంటే ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యను పొందడానికి అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి తమ కళాశాలలో దోస్తు మూడవ ఫేసులో అడ్మిషన్లు పొందగలరని తెలిపినారు.ఏవైనా సందేహాలు ఉన్న విద్యార్థులు కింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు 9989942298, 9441069020

## పాఠశాలలో చేరిన బాల కార్మికులకు

# బ్యాగులు నోట పుస్తకాలు పంపిణీ.

## డి అడివయ్య విశ్రాంత మండల అధికారి.



సంగారెడ్డి – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి పట్టణంలోని పోతి రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో గత గురువారం నాడు కుమ్మరి కొలిమి నుండి పాఠశాల చేరిన పవర్ శరణం కుమ్మరి రాములకు బ్యాగులు సంవత్సరానికి సరిపడా నోటి పుస్తకాలు అందించడం జరిగింది అని విశ్రాంత మండల విద్యాధికారివయ్య తెలిపారు. బాగా చదివి నైతిక విలువలు పెంచుకొని దేశానికి సేవలు అందించాలని ఆయన తెలిపారు నోటు పుస్తకాలు బ్యాగులు అందించడానికి సహకరించిన పెద్ద చెల్లెమ్మ ప్రధానోపాధ్యాయులు పట్నం సురేందర్ గారిని మండల విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ఉపాధ్యాయులు సిఆర్పి శేఖర్ పాల్గొన్నారు మండల విద్యాధికారి పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య ఉన్న పరిశ్రమలను తొలగించండి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సుభాష్ నగర్ కాలనీవాసులు





కుత్బుల్లాపూర్, జూన్ 24 (వాస్తవ తెలంగాణ న్యూస్): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సుభాష్ నగర్ రోడ్ నెంబర్ 7, సాయిబాబా ఆలయం సమీపంలో జనావాసాల మధ్య ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పరిశ్రమలను తొలగించాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సుభాష్ నగర్ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు అనుమతులు లేకుండా జనావాసాల మధ్య ఐరన్ రాట్లతో భారీ షెడ్ పరిశ్రమలను నిర్మించి, వాటిలో భారీ శబ్దాలతో పనులు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ పరిశ్రమల నుండి వస్తున్న భారీ శబ్దాలతో పిల్లల చదువులకు ఆటంకం కలగడమే కాకుండా, ముసలి వాళ్ళ మనశ్శాంతికి ఇబ్బంది కలుగుతుందని పేర్కొన్నారు. కావున తక్షణమే స్పందించి సుభాష్ నగర్లో జనావాసాల మధ్య నిర్వహిస్తున్న పరిశ్రమలను తొలగించాలని డిప్యూటీ కమిషనర్ కు విన్నవించారు . దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ నరసింహ సదరు ప్రాంతానికి వెళ్లి అక్కడ నిర్వహిస్తున్న పరిశ్రమలను పరిశీలించి అనుమతులు లేకపోతే వాటిని సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# కల్తీ పాల తయారీనిఅడ్డుకునేది ఎవరు?

## తాగినవారికి అనారోగ్య సమస్యలు తప్పవు అంటున్న వైద్యులు హైడ్రోజన్ పెరాక్సైడ్ ,హైడ్రో క్లోరైడ్ యాసిడ్ తో పాల తయారీ కల్తీ పాలపై వాస్తవ తెలంగాణ దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం





న్యూస్ డిస్క్ వాస్తవ తెలంగాణ:– రాష్ట్రవ్యాప్తంగా పాల వినియోగదారులుపెరిగిన నేపథ్యంలో వేల లీటర్ల చిక్కటి పాలను పెరుగును వినియోగదారులు అధికంగా వినియోగిస్తున్ననేపథ్యంలో వేల లీటర్ల చిక్కటి పాలను లక్షల లీటర్లుగాకల్తీ చేసిన పాలను ప్యాకెట్ల ద్వారా పలు కేంద్రాలకు పంపిస్తూపెద్ద ఎత్తున అమ్మకాలు నిర్వహిస్తున్నారు వీటిపై ప్రభుత్వ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు గుప్పిస్తున్నాయి ఇది ఇలాగే కొనసాగితేప్రజల ఆరోగ్యాలు గాల్లో కలిసిపోతాయనివైద్యులు సూచిస్తున్నారు ఆవుల షెడ్లుమనం చూసినట్లయితే కనీసం ఒక్కొక్క కంపెనీకి సంబంధించి 20 బర్లు కూడా లేని సందర్భం మరి పాలు ఎలా ఉత్పత్తి అవుతున్నాయి అనేది ప్రశ్నార్ధకంగా మారింది పిల్లలు తాగే పాలను సైతం కల్తీ చేసే కంపెనీలను మూసివేసి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాతాగే పాలను సైతం కల్తీ చేసే కంపెనీలను మూసివేసి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాసంఘాలు నేతలుతాగే పాలను సైతం కల్తీ చేసే కంపెనీలను మూసివేసి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా సంఘాల నేతలువినియోగదారుల ఫోరం సభ్యులు కోరుతున్నారు

# ప్రతిభా మూర్తులకు మంత్రి సరస్వతి కంద స్వామి జ్ఞాపికలు,





## ప్రశంసాపత్రాలు అందజేస్తున్న దృశ్యం కళాకారులకు ప్రోత్సాహం అవసరం.మలేషియా యూనిటీ డిప్యూటీ మినిస్టర్ సరస్వతి కందస్వామి

కుత్బుల్లాపూర్ వాస్తవ (తెలంగాణ న్యూస్) అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన అమృతవల్లిని ఆమె అభినందించి, అంతర్జాతీయ పురస్కారాన్ని అందజేశారు. అనంతరం నృత్యకారులకు, జబర్దస్త్ కమెడియన్ సునామీ సుధాకర్, గాయకులు సుప్రీం శేఖర్, యుతి హర్షవర్ధన, వే ఫౌండేషన్ అధినేత పైడి అంకయ్యలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను ఆమె అందజేశారు. 6 కార్యక్రమంలో సంస్థ రామచంద్ర, ఉపాధ్యక్షుడు పవన్, వివిధ దేశాల ప్రతినిధులు, ప్రధాస, అధ్యక్షుడుమహిషాసురమర్ధిని నృత్యం చేస్తున్న సర్వజ్ఞమన సంస్కృతి, మలేషియా ప్రత్యేక ప్రతినిధి కళాకారులకు ప్రోత్సాహం ఉందన్నారు. తన మాతృభాష తెలుగులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతైనా అవసరం ఉండని మలేషియా యూనిటీ డిప్యూటీ మినిస్టర్ సరస్వతి కందస్వామి అన్నారు. మలేషియా రాజధాని కులాలంపూర్ సోమవారం యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఆర్గనైకేషన్ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలన్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషిచేయాలన్నారు. తమ పూర్వీకులు భారతీయులని, తమిళనాడుకు చెందినవారన్నారు. చిన్నతనంలో తాను భరతనాట్యం నేర్చుకున్నానని, పాఠశాలలో ప్రదర్శనలు చేసి బహుమతులు పొందానన్నారు. ఈరోజు భారతీయులు, ప్రత్యేకంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన నృత్యకారులు చేసిన నృత్య ప్రదర్శనలు భారతీయ సంస్కృతి, సంప్రదాయలను కళ్ళకు కట్టినట్లు, చూపాయన్నారు. మలేషియా నృత్యకారుల ప్రదర్శన అద్భుతంగా కూచిపూడి నృత్యం చేస్తున్న వాణీరమణకూచిపూడి నృత్యంకూచిపూడి నృత్యం చేస్తున్న చిన్నారి సురభి ఫ్యూజన్ నృత్యం చేస్తున్నమలేషియా సంప్రదాయ నృత్యం చేస్తున్న దృశ్యం

## శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండల పరిధిలో బోరంచ గ్రామ శివారులో మాంజీర నది ఒడ్డున అతి పురాతనమైన ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు, శ్రీకాంత్ స్వామి సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచామృతాలు, గంగా జలాలతో అభిషేకం కుంకుమార్చన పూజలు చేశారు అనంతరం అమ్మవారికి నుదుట కుంకుమార్చన తిలకం దిద్ది పట్టు వస్త్రాలు సమర్పించి, వివిధ రకాల సుగంధ ద్రవ్యాల పుష్పలంకరణ చేశారు. వచ్చేవారం జాతర ఆఖరి దినం కావడంతో అమ్మవారికి పుష్పాలంకరణతో తిలకం దిద్ది పట్టు వస్త్రాలను సమర్పించ చేశారు ప్రతిరోజు ఇలాంటి అలంకరణ ఉంటుందని శ్రీకాంత్ స్వామి తెలిపారు.



# రెగులర్ ఎమ్మార్వో ను వెంటనే నియమించాలి.
## - సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమ మహేష్.



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : కుత్బుల్లాపూర్ మండలానికి రహమాన్ ఎమ్మార్వో గా వచ్చినప్పటి నుండి ఎన్నికల పని అంటూ ఎమ్మార్వో కార్యాలయానికి రాకుండా తాత్సారం చెయ్యడం,గత 2 నెలల నుండి సరిగ్గా కార్యలయనికి రాకపోవడం,ఇప్పుడేమో సెలవుల్లో ఉండటం వల్ల ఇంచార్జి ఎమ్మార్వో ఉండటం వల్ల ప్రజలకు వివిధ రకాల పత్రాల మంజూరులో ఇబ్బందులకు గురవుతున్నారు.కావున కలెక్టర్ వెంటనే కుత్బుల్లాపూర్ మండలానికి రెగులర్ రెవిన్యూ అధికారిని వెంటనే నియమించాలని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికలు అయిపోయి ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమ పథకాలు అమలులో నిమగ్నమై ఉండాలని,అదే విదంగా భూములు కబ్జాలు చేసిన వారి నుండి భూమిని స్వాధీనం చేసుకోవాలని , వెంటనే అర్హులైన వారికి డబల్ బెడ్రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వర్షాకాలం వచ్చినందున గత సంవత్సరం వర్షాల వల్ల మునిగిపోయిన ప్రాంతాల్లో ఈ సారి అలా జరగకుండా చర్యలు చేపట్టాలని, గాజులరామరం రావినారాయన రెడ్డి నగర్లో ఉన్న ఓపెన్ నెలల పై స్లాబులు వేయాలని,గతంలో జరిగిన ప్రాణ నష్టాల నుండి ప్రజలను కాపాడాలని కోరారు.సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇప్పటి నుండే పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,డ్రైనేజీ పొంగకుండా సిల్ట్ ను తీసివేయ్యాలని డిమాండ్ చేశారు.



# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

తూప్రాన్ – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణ పరిధిలోని హైదర్ గూడ వద్ద సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన కాలు రాము అనే వ్యక్తి గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు, అతను బోయిన్పల్లి లోని అలియాజ్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ పనిచేసే వ్యక్తి తూప్రాన్ పరిధిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడా .లేక అసలేం జరిగింది అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు

# అక్రమ షెడ్ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ కొంపల్లి
## అక్రమ షెడ్లపై చర్యలు శూన్యం - పట్టించుకోని అధికారులు





కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కొంపల్లి మున్సిపాలిటీలో అక్రమ షెడ్ నిర్మాణదారులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు. తెలంగాణ మున్సిపల్ చట్టాలను అపహస్యం చేస్తూ భారీ స్థాయిలో ఎటువంటి అనుమతులు లేకుండా మున్సిపల్ పన్నులకు ఎగనామం పెడుతూ దర్జాగా అక్రమ మార్గంలో భారీ షెడ్ లను నిర్మిస్తున్నారు, కానీ మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు, ఎప్పుడైనా పేపర్లలో వచ్చిన రెండు రోజులు హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు అనుమానిస్తున్నారు. ప్రజలు ఫిర్యాదు చేస్తున్న అధికారుల మార్పులో ఎటువంటి చలనం లేదు ఇప్పటి వరకు అక్రమ షెడ్ నిర్మాణాలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు బాధ్యత నిర్వహించడం లేదంటే అధికారులకు ఏ విధంగా ఏ స్థాయిలో ముడుపులు అందుతున్నాయో అర్థం చేసుకోవచ్చు అధికారులు మురుకులకే పరిమితం అవుతారా లేదా అక్రమ షెడ్ నిర్మాణాలను కూల్చివేస్తారా వేచి చూద్దాం అంటున్న స్థానిక ప్రజలు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
## రైతు రుణమాఫీ నిర్ణయం హర్షణీయం





గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చినా హామీలను నెరవేర్చే ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే నెరవేరుస్తుందన్నారు ల. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పుట్ట నర్సింగరావు, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్ ,ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మద్ది ప్రతాప్ రెడ్డి ఎం నరేందర్ రెడ్డి,మద్ది వీరారెడ్డి పెంటా రెడ్డి బాల్ రెడ్డి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చంద్ర ప్రకాష్ కి వినతి పత్రం అందజేసిన
## ఏఐటి యు సీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్: సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో నిర్వహించిన ప్రజావాణిలో ఏఐటియుసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ అధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల మరియు ఉద్యోగుల సమస్యల పై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చంద్ర ప్రకాష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అనేక. సమస్యలు వున్నాయి. గత వారం రోజుల కిందట గ్రేటర్ హైదరాబాద్లో జరిగిన సంఘటనలు అందరం చూశాము. అలాగే మన మున్సిపల్లో కొంత అవినీతి జరుగుతుంది. అని మా దృష్టికి వచ్చింది అని అన్నారు. అలాగే వారి సెలవు దినాల పైన చర్చ జరిగింది అని అన్నారు. ఈ సంవత్సరం వర్షాకాలం వచ్చింది. కానీ అప్పడి వరకు కార్మికులకు మరియు ఉద్యోగులకు అంత వరకు రేన్ కోర్ట్ లు ఇవ్వలేదు అని గుర్తు చేశారు. కనుక వెంటనే కార్మికులకు కావాల్సిన రేన్ కోర్టులు , నూనె డబ్బాలు, చెప్పులు, సబ్బులు, గ్లౌజులు, టార్చలైటూలు, తదితర సామాగ్రితో ఒక కిట్టు ఏర్పాటు చేసి వెంటనే ఇవ్వాలని డిమైండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఐటియుసి అధ్యక్షులు ఆశీ యాదయ్య , కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ చేతుల మీదుగా జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ నియామక పత్రం అందుకున్న నాగు చవాన్





జహీరాబాద్ – వాస్తవ తెలంగాణ : మండలంలోని శేఖాపూర్ తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగు చౌహన్ ను ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, సంగరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. నియామక పత్రాన్ని అందుకున్న అనంతరం నాగు చౌహన్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని, ఇటు గిరిజన ప్రజలకు అటు అటు ప్రభుత్వ పెద్దలకు మధ్య అనుసంధానకర్తగా పనిచేసి పేద ప్రజల గళాన్ని జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కార్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ తేజవత్ బెల్లయ్య నాయక్, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ రామవత్ రామచందర్ గర్ల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి జిల్లా స్థాయి పదవి కట్టబెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వమ్ము చేయ్యకుండా పార్టీ అభివృద్ధి కోసం పాటు పెడతానని, నా నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ నాయకులకు, గిరిజన కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ, నాయకులకు నూతనంగా జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ గా నియమకమైన నాగు చవాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి సందర్భంగా
# తెలంగాణ యువజనసంఘాలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి పట్టణంలో జిల్లా సదాశివపేట.కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ పట్టణంలో డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల 38 మున్సిపాలిటీ వార్డులలో రోజు చెత్తను సేకరించకపోవడం వల్ల వార్డులలో ఎక్కడపడితే అక్కడ పారవేయడం జరుగుతున్నది ఇంటింటికి మూడు నాలుగు రోజులకు మున్సిపాలిటీ ఆటోలు చెత్తను సేకరించడం వల్ల ఇబ్బంది కలుగుతున్నది సంగారెడ్డి పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ లోకపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఈ యొక్క సమస్యను తక్షణమే గుర్తించి ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ గారికి కూన వేణుగోపాలకృష్ణ వినతి పత్రం అందజేశారు

# ఓటీటీ ఆడియెన్స్ గెట్ రెడీ.. ఈ వారం స్ట్రీమింగ్‌కు 20కు పైగా సినిమాలు..ఫుల్ లిస్ట్ ఇదిగో

సినిమా థియేటర్లకు అసలైన కళ ఈ వారం నుంచి రానుంది. ఎందుకంటే డార్లింగ్ ప్రభాస్ నటించిన కల్కి ఈ వీక్ లోనే సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనుంది. దీంతో కొన్ని రోజుల పాటు థియేటర్లలో కల్కి హడావిడి, హంగామానే ఉండనుంది. ఈ వారం కల్కి మినహా మరే పెద్ద సినిమా రిలీజ్ కావడం లేదుఓటీటీ ఆడియెన్స్ గెట్ రెడీ.. ఈ వారం స్ట్రీమింగ్‌కు 20కు పైగా సినిమాలు..ఫుల్ లిస్ట్ ఇదిగో

సినిమా థియేటర్లకు అసలైన కళ ఈ వారం నుంచి రానుంది. ఎందుకంటే డార్లింగ్ ప్రభాస్ నటించిన కల్కి ఈ వీక్ లోనే సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనుంది. దీంతో కొన్ని రోజుల పాటు థియేటర్లలో కల్కి హడావిడి, హంగామానే ఉండనుంది. ఈ వారం కల్కి మినహా మరే పెద్ద సినిమాలు రిలీజ్ కావడం లేదు. మరోవైపు ఓటీటీలో ఈ వారం సుమారు 20కు పైగా సినిమాలు, సిరీస్ లు రాబోతున్నాయి. ఈ వారం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సినిమా నవ్ దీప్ నటించిన లవ్ మౌళి. బోల్డ్ మూవీ ట్యాగ్ తో థియేటర్లలో అడుగుపెట్టిన ఈ లవ్ స్టోరీ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ కు రానుంది. దీంతో పాటు ఫాహద్ ఫాజిల్ ఆవేశం (హిందీ వెర్షన్), శర్మాజీ కీ భేటీ (హిందీ) వంటి సినిమాలు ఉన్నంతలో కాస్త ఆసక్తిని కలిగిస్తున్నాయి. అయితే వారం మధ్యలో కొన్ని సినిమాలు అనూహ్యంగా స్ట్రీమింగ్ కు వచ్చే అవకాశం కూడా ఉంది. మరి జూన్ ఆఖరి వారంలో వివిధ ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో స్ట్రీమింగ్ కానున్న సినిమాలు, సిరీస్‌లేవో ఒక లుక్కేద్దాం రండి.




# సంగారెడ్డి జిల్లాలో 834 మంది టీచర్లు బదిలీ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 834 మంది స్కూల్ అసిస్టెంట్ టీచర్లు బదిలీ అయినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. లాంగ్వేజెస్ లో 264, తెలుగు మీడియంలో 529, ఉర్దూ మీడియం లో 39, కన్నడ మీడియాలో ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీ అయినట్లు చెప్పారు. బదిలీ అయిన వారంతా ఈ నెల 25న వారికి కేటాయించిన పాఠశాలల్లో చేరాలని సూచించారు. ఉపాధ్యాయులు వారికి కేటాయించిన సీట్లలో వారు వెళ్ళనిచో వారికి కఠిన చర్యలు ఉంటాయని ఆయన సూచించారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850